చలో నల్లగొండ సభలో జిల్లా నేతలు

కృష్ణా జలాలపై కాంగ్రెస్ సర్కారు తీరును ఎండగట్టేందుకు బీఆర్ఎస్ పార్టీ మంగళ వారం నల్లగొండ జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఉమ్మడి నల్లగొండ, మహబూబ్ నగర్ జిల్లాల నుంచే కాకుండా రాష్ట్ర నలుమూలల నుంచి రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు, మహిళలు, యువత భారీ ఎత్తున తరలివచ్చారు. సభా ప్రాంగణానికి హెలికాప్టర్‌లో చేరుకున్న ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బీఆర్ఎస్ జిల్లా ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మాటామంత్రి

బీఆర్ఎస్ అధినేతకు స్వాగతం పలుకుతున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి

సభలో ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిశోర్, చిత్రంలో జడ్పీ చైర్మన్లు, సందీప్‌రెడ్డి, దీపిక

సభా వేదికపై మాజీ ఎమ్మెల్యేలు భూపాల్‌రెడ్డి, భాస్కర్‌రావు, రవీంద్రకుమార్, ప్రభాకర్‌రెడ్డి, నాయకులు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు స్వాగతం పలుకుతున్న గుత్తా అమిత్‌రెడ్డి

సభా వేదికపై ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, నాయకులు పాల్వాయి స్రవంతి, మల్లికార్జున్‌రెడ్డి, మాలె శరణ్యారెడ్డి, గొంగిడి మహేందర్‌రెడ్డి, తక్కెళపల్లి, వైవీ

బిల్డింగ్ ఎక్కి కేసీఆర్ ప్రసంగం వింటున్న జనం

తెలంగాణ రైతాంగాన్ని ఆగం చేసేలా కాంగ్రెస్ చర్యలు

- **ప్రభుత్వ తీరును నిరసించేందుకే కేసీఆర్ సభ**
- **సూర్యాపేటలో ఆటో డ్రైవర్ల ర్యాలీ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి**

సూర్యాపేట టౌన్ : ఆటో డ్రైవర్ల ర్యాలీని ప్రారంభిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, చిత్రంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్

సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 13 : తెలంగాణ రైతులను ఆగం చేసేలా కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగానే నల్లగొండలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బహిరంగ సభను నిర్వహించినట్లు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్లకు జరుగుతున్న నష్టాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వివరించేందుకు ఆటో డ్రైవర్లు మంగళవారం ర్యాలీగా చలో నల్లగొండ బహిరంగ సభకు తరలివెళ్లారు. ఈ ర్యాలీని ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తమ బతుకులు ఆగమై పోతున్నట్లు ఆటో డ్రైవర్లు ఆవేదన చెందుతున్నట్లు చెప్పారు. కృష్ణా జలాలపై అసెంబ్లీలో తీర్మానం పెట్టారంటేనే ఇన్ని రోజులు చెప్పినవన్నీ అబద్ధాలని తెలిపోయిందన్నారు. దృష్టి మరల్చేందుకే మేడిగడ్డకు వెళుతున్నారని, ఏ గడ్డకు పోయినా గండం నుంచి గట్టెక్కలేరన్నారు. అవగాహన రాహిత్యంతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నడిపిస్తుందన్నారు. తెలంగాణ వ్యతిరేకులంతా ఒక్కటై కేసీఆర్ మీద దాడి చేస్తున్నారని, తెలంగాణ హక్కులను కాలరాసే వారి చేతుల్లో ప్రభుత్వం కీలుబొమ్మలా మారుతుందని తెలిపారు. కాంగ్రెస్ వైఖరిని ప్రజలంతా అర్థం చేసుకోవాలని కోరారు. తమ ప్రభుత్వ పాలనలో వ్యవసాయ రంగంలో తెలంగాణ నంబర్ వన్‌గా ఉన్నట్లు వెల్లడించారు. రెండు నదుల నీళ్లను కేసీఆర్ తెలివితో రైతులకు ఉపయోగపడేలా చేశారన్నారు. బుకాయింపులు, ఎదురు దాడులు మానేసి చెంపలేసుకుని హక్కుల రక్షణకు ముందుకు రావాలని సూచించారు. కార్యకర్తలను రెచ్చగొట్టేందుకు కోమటిరెడ్డి సోదరులు చెత్త మాటలు మాట్లాడుతున్నారని, పిచ్చి పేల్రా పనలు మానాలని హితవు పలికారు. కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి ఆధ్వర్యంలో తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

నేరేడుచర్ల : కృష్ణానది జలాల విషయంలో తెలంగాణ హక్కులను కేంద్రానికి దారదత్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న వైఖరిని నిరసిస్తూ మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భారి బహిరంగ సభకు హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సారథ్యంలో నియోజకవర్గంలోని రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివెళ్లారు. మధ్యాహ్నం 12 గంటల నుంచే నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల నుంచి నల్లగొండ సభకు బయల్దేరడంతో దారులన్నీ గులాబీమయం అయ్యాయి. జై కేసీఆర్.. జై కేటీఆర్.. జై సైదన్న నినాదాలను మారుమోగించారు.

బొడ్రాయిబజార్ : నల్లగొండ సభకు తరలివెళ్తున్న ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, గ్రంథాలయ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్

అర్వపల్లి : సభకు తరలివెళ్తున్న జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, నాయకులు

సూర్యాపేట రూరల్ : జడ్పీటీసీ జీడి భిక్షం ఆధ్వర్యంలో సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

హుజూర్‌నగర్ రూరల్ : గోపాలపురంలో జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి ఆధ్వర్యంలో సభకు తరలుతున్న బీఆర్ఎస్ నాయకులు

నేరేడుచర్ల నుంచి సభకు బయల్దేరిన మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్, డీసీసీబీ డైరెక్టర్ అప్పిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

కోదాడ రూరల్ : మాజీ ఎంపీపీ చింతా కవితారెడ్డి ఆధ్వర్యంలో చలో నల్లగొండ సభకు బస్సులో బయల్దేరిన మహిళలు

అనంతారం వాసికి మూడు ప్రభుత్వ కొలువులు

- **లైబ్రేరియన్ డీఎల్, జేఎల్ స్టేట్ ఫస్ట్ ర్యాంక్**
- **పీజీటీ స్టేట్ ఫోర్త్ ర్యాంక్**

రవి

తిరుమలగిరి, ఫిబ్రవరి 13 : మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన ఉప్పలయ్య, భద్రమ్మ దంపతుల కొడుకు గడ్డం రవి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ప్రతిభ చాటాడు. మంగళవారం విడుదలైన ఫలితాల్లో లైబ్రేరియన్ విభాగంలో డీఎల్ స్టేట్ ఫస్ట్ ర్యాంక్, జేల్‌లో సైతం స్టేట్ ఫస్ట్ ర్యాంక్ అలాగే పీజీజీ గురుకులాల్లో స్టేట్ 4వ ర్యాంక్ సాధించాడు. రవి తండ్రి గీత కార్మికుడు. రవి స్వగ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి వరకు, తిరుమలగిరి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో 6 నుంచి 10వ తరగతి వరకు, అరవిందాక్ష కాలేజీ బాలెంల సూర్యాపేట నందు బీటెక్, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బీఎల్ఐసీ, ఎంఎల్ఐసీ చదివాడు.

తుంగతుర్తి నుంచి తరలివెలుతున్న బీఆర్ఎస్ నాయకులు

తిరుమలగిరి : గుండెపురి గ్రామం నుంచి కేసీఆర్ సభకు తరలివెళ్తున్న ప్రజలు

నూతనకల్ మండల కేంద్రం నుంచి తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మోతె నుంచి సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

పాలకవీడు : శూన్యపహాడ్ గ్రామం నుంచి సభకు తరలుతున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

హుజూర్‌నగర్ నుంచి నల్లగొండకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

గరిడేపల్లి : లక్ష్మీపురం నుంచి నల్లగొండకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

మఠంపల్లి నుంచి కేసీఆర్ సభకు తరలుతున్న నాయకులు

నాగారం : వర్ధమానుకోట నుంచి కేసీఆర్ సభకు బయల్దేరిన బీఆర్ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

PASSPORT MISSING

KARI JEEVANA JYOTHI W/O.MUVVA RAMA RAO, R/o.19-1350, Sunder Nagar Miryalaguda, while I travelling from **jyothi Hospital to Registration Office, I lost my original Passport V5199256** at Sub-Registration Office in Miryalaguda 1 Town Police Limits. If found please contact: +91 9440247560.

ప్లాట్ అమ్మబడును

నల్లగొండ పట్టణంలో సాగర్ హైవేకి అతి దగ్గరగా జూలకంటి ఇంద్రారెడ్డి ఫంక్షన్ హాల్ ప్రక్కన వున్న పడమర ఫేస్ 215 చ॥గజముల ప్లాట్ అమ్మబడును. సంప్ర॥9963729593.

NLG-

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ: 9182777626	నల్లగొండ: 9182777635	దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059	సూర్యాపేట: 9182777630	భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059	కోదాడ: 9182777196	చౌటుప్పల్: 9182777638